## అగ్నికి ఆహుతైన కారు.



**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 20 పెన్ పవర్.** మండలంలో గల ఎల్విన్ పేట పోలీస్ స్టేషన్ ప్రాంగణం కు ఆనుకుని ఉన్న ఆర్ అండ్ బిల్డింగ్ వద్ద పార్కింగ్ చేసి ఉన్న కారు శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మికంగా మంటలు చెలరేగాయి.స్థానికులు తెలిపిన వివరాల మేరకు కారు నుండి ఆకస్మితంగా పగలు వస్తూ మంటలు చెలరేగాయని ఒకసారిగా మంటలు ఎగిసిపడు తుండడంతో అక్కడున్న స్థానికులమంతా భయాందోళన పడ్డామని అన్నారు.ఈ భవనం పరిసరాల్లో నిత్యం సిగరెట్టు కాల్చుతు రాత్రి వేళలో మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఈ నేపథ్యంలో ఆకతాయిలే కారణమని స్థానికులు అనుమానిస్తున్నామన్నారు.సమాచారం అందుకున్న ఎలివినిపేట అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని వారు అన్నారు.

# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ప్రభుత్వ స్థలానికి ఎసరు -ట్రేడ్ లైసెన్స్ తో దర్జాగా కబ్జా












- ఇనుప తుక్కు వ్యాపారికి అధికారులు,స్థానిక పెద్దల అండ !
- లక్షలు విలువైన ప్రభుత్వ భూమి తుక్కు వ్యాపారి చేతిలో
- ముందు సులబ్ కాంప్లెక్స్ వెనుక వ్యాపారం తుక్కు వ్యాపార గోడౌన్
- ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనపరిచి జీవీఎంసీ చెత్త సేకరణ బండ్లు పనిముట్లు భద్రపరిచేందుకు కేటాయించండి

**విశాఖ తూర్పు,పెన్ పవర్, ఫిబ్రవరి 20:**జీవీఎంసీ తూర్పు జోన్ పరిధి 13 వ వార్డు శివాజీ నగర్ 2 (నలభై గజాలు)లో సులబ్ కాంప్లెక్స్ అనుకొని ఉన్న సుమారు 90 గజాల ప్రభుత్వ స్థలానికి ట్రేడ్ లైసెన్స్ నంబర్ చూపించి ఏళ్ల తరబడి తుక్కు వ్యాపారి స్వాధీనంలో ఉంది. స్థలానికి ఆనుకుని సులాబ్ కాంప్లెక్స్, మరో ప్రక్కభారీ వర్షా సమయంలో ప్రవహించే ప్రధాన గెడ్డ. సులబ్ కాంప్లెక్స్ వెనుక భాగంలో ఉన్న ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురైనప్పటికీ అధికారులు స్థానిక పెద్దలు తప్ప మరెవరికి కనిపించకపోవడంతో తుక్కు వ్యాపారి తన గోడౌన్ గా మార్చి తన వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ విషయమై స్థానిక తుక్కు వ్యాపారిని అడుగగా తనకు తన వ్యాపారానికి గొడౌన్ గా ఉన్న ప్రభుత్వ స్థలానికి ట్రేడ్ లైసెన్స్ లైసెన్స్ తీసుకోవడం జరిగిందని,స్థానిక పెద్దలు, వార్డు కార్పొరేటర్,గతంలో పనిచేసిన సానిటరీ ఇన్స్పెక్టర్ కి అంతా తెలుసునని వారి పేర్లను వాడుతున్నారు. ఈ విషయమే స్థానిక కార్పొరేటర్ ను వివరణ అడగగా తనకి ఏమీ తెలియదని ప్రభుత్వ స్థలం స్వాధీనపరుచుకుని సానిటరీ సిబ్బంది తోపుడు బండ్లు సామగ్రి భద్రపరిచేందుకు ఉపయోగించాలని, ఆ స్థలాన్ని అధికారులు స్వాధీన పరుచుకునినేందుకు అధికారులతో మాట్లాడతానని కార్పొరేటర్ తెలిపారు. ఇదిలా ఉండగా స్థానికంగా రోడ్లకి ఇరువైపులా అనధికార బడ్డీలు ఏర్పాటు చేసి బడ్డీలను లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని, సెటిల్మెంట్ సందర్భంగా కొన్ని సంఘటనలు జరిగి పోలీస్ స్టేషన్,స్థానిక పెద్దల వరకు వెళ్లడం కొసమెరుపు.

ఇదే ప్రాంతం ఉదయం సాయంత్రం సమయాలలో స్థానికులు నడక,వ్యాయామం చేయడం,స్థానికంగా ఉన్న వాకర్స్ క్లబ్ సభ్యులకు సైక్లింగ్ ట్రాక్ కోసం బడ్డీలను ఆపరేషన్ లంగ్స్ పేరుతో తొలగించాలని స్థానిక ప్రజలు వాకర్స్ ఇప్పటికైనా అధికారులు స్పందించి తుక్కు వ్యాపారి ఆక్రమించిన ఉత్వ స్థలాన్ని నడకదారికి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న బడ్డీలను తొలగించి తొలగించి హాకర్స్ జోన్ కేటాయించి కనీస సౌకర్యాలు కల్పించి వారిని తరలించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## కంప్యూటింగ్ సెంటర్ డైరెక్టర్ సమీర్ చౌహాన్‌తో భేటీ అయిన సియం





**గాజువాక:పెన్ పవర్, ఫిబ్రవరి 20:**ఢిల్లీలో జరుగుతోన్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ డైరెక్టర్ సమీర్ చౌహాన్‌తో భేటీ అయ్యారు. అనంతరం యుఎన్ఐసిసితో ఏపీ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని పార్టీ వర్గాలు తెలిపాయి.

## మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచర్ ఆవిష్కరించిన కార్పొరేటర్:పాత్రుడు

**గాజువాక: పెన్ పవర్, ఫిబ్రవరి 29:** విశాఖ వేదికగా గురజాడ కళాక్షేత్రంలో ఫిబ్రవరి 23తేదిన శివ వైజాగ్ బౌన్సర్స్ క్లాసిక్ ఓపెన్ ఆధ్వర్యంలో నిర్వహించే మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీల బ్రోచరణ పెదగంట్యాడ మండలం 65 వార్డు వికాస్ నగర్ ఇండోర్ స్టేడియం స్వామి ఫిట్నెస్ లో సత్య హెల్త్ కేర్ జిమ్ లో జాతీయ క్రీడాకారుడు జిమ్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్ రాజారావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవీఎంసీ 65 వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు , పి ఎస్ ఆర్ గ్రూపు చైర్మన్ పెంటకోట శంకర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతను పొందడమే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో కొలువుదీరేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో సత్యా హెల్త్ కేర్ జిమ్ స్థాపించి రాజారావు ఎంతోమంది క్రీడాకారులును తయారుచేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయడమే కాకుండా ఈ ప్రాంతానికి నగరానికి రాష్ట్రానికి ఎంతో పేరు తెచ్చిన



జిమ్ వ్యవస్థాపకులు డాక్టర్ అవార్డు గ్రహీత రాజారావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాకారుడు స్వామి ఫిట్నెస్ జిమ్ కోచ్ గరికిన తాతారావు,జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజారావు, జనరల్ సెక్రెటరీ కోటిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బొద్దిరెడ్డి విజయ రెడ్డి, ప్రకాష్ రెడ్డి , నాగిరెడ్డి, శ్రీధర్, పైడి రెడ్డి, నాగరాజు, తదితర స్వామి ఫిట్నెస్ జిమ్ సభ్యులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఇంటర్ పరీక్షలకు విశాఖలో పటిష్ట ఏర్పాట్లు

- 85 కేంద్రాల్లో 81 వేల మంది విద్యార్థులు హాజరు
- జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 20 :** రాబోయే ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలను ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయం తో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి అధికారులను ఆదేశించారు. శుక్రవా రం ఉదయం తన ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పరీక్షల ఏర్పాట్లపై సంబం ధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు.

పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసు శాఖకు సూచించారు. ప్రతి కేంద్రంలో ఒక చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు సిట్టింగ్ స్క్వాడ్‌ను నియమించాలని ఆదేశించా రు. విద్యార్థుల సౌకర్యార్థం తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపా యం కల్పించాలని తెలిపారు. కేంద్రాల వద్ద వై ద్య శిబిరాలు ఏర్పాటు చేసి అత్యవసర సేవలు సిద్ధంగా ఉంచాలని వైద్య శాఖకు సూచించారు.

పరీక్షా రోజుల్లో అభ్యర్థులు సమయానికి కేంద్రా లకు చేరుకునేలా అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టి, ముందస్తు గా విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహిం చి అవసరమైన సదుపాయాలు ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని





పేర్కొన్నారు.

**ఫిబ్రవరి 23 నుంచి థియరీ పరీక్షలు**

ఈ సందర్భంగా ఆర్.ఐ.ఓ. మురళీధరన్ వివరా లిస్తూ, ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు ఇంటర్ థియరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 85 పరీక్షా కేంద్రాల్లో 81,001 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో ప్రథమ సంవత్సరానికి 40,165 మంది, ద్వితీ య సంవత్సరానికి 40,836 మంది విద్యార్థులు ఉన్నారు.ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఒకేషనల్ గ్రూపులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు, సాధారణ గ్రూపులకు ఫిబ్ర వరి 1 నుంచి 10 వరకు ప్రాక్టికల్ పరీక్షలు విజ యవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. థియ రీ పరీక్షలు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల వారి కి రోజు విడిచి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని వెల్లడించారు.ఎథిక్స్ అండ్ హ్యూమన్ వా ల్యూస్ పరీక్ష జనవరి 21న, ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జనవరి 23న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు.

ఈ సమీక్షా సమావేశంలో డీవీఈవో, విద్యాశాఖ, వైద్యారోగ్య, ఆర్టీసీ, విద్యుత్, పోలీస్, రెవెన్యూ, పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సువిధ ఆసుపత్రి ప్రారంభించన విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ





**గాజువాక పెన్ పవర్, ఫిబ్రవరి 20:**వైద్య వృత్తిలో ఉన్న వారు పేద రోగుల పట్ల సేవాభావంతో మెలగాలని నగర పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చీ అన్నారు.గాజువాక ఎల్బిఎస్ నగర్ లో అత్యాధునిక సౌకర్యాలతో నూతనంగా నెలకొల్పిన సువిధ హాస్పిటల్ ను సీపీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.డాక్టర్ వై.స్రవంతి,డాక్టర్ వి.క్రాంతి కుమార్ ల నిర్వహణలో ఏర్పాటైన ఆసుపత్రిలో మెరుగైన సదుపాయాలు కల్పించడం పట్ల సీపీ అభినందించారు.పేదలకు వైద్య సేవలను చేరువ చేయాలని ఆపదలో ఉన్నవారికి వైద్యులు తమవంతు సేవలను అందించి ఉదారతను చాటాలని కోరారు.పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న గాజువాకలో ఖరీదైన వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు,కార్పొరేటర్ ఉరుకూటి చందు,బీసీ సెల్ నాయకుడు శివప్రసాదరావు,సత్యారావు,వెంకటేశ్వరరావు,కొయిలాడశంకరరావు,మురళీదేవి,రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప కళా గ్రామంలో ఫ్లీట్ రివ్యూ ప్రతినిధులతో సహజరంగుల అద్దకం మీద కార్యశాల





**విశాఖ పెన్ పవర్ ఫిబ్రవరి 20:**భారతీయ నౌక దళం విశాఖపట్నం నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఫ్లీట్రివ్యూ లో భాగంగా గురువారం సంకల్ప కళ గ్రామంలో సహజరంగుల అద్దకం మీద కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 దేశాలకు సంబంధించిన సుమారు వందమంది పాల్గొన్నారు.నేవీ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియేషన్ ఈస్ట్ర న్ రీజియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంకల్ప కళా గ్రామంలో తయారవుతున్న వివిధ చేతి వృత్తులను పరిశీలించారు. సహజ రంగులతో తయారయ్యి చేనేతలు లక్క బొమ్మలు ఎద్దు గానుగ నెలను పరిశీలించారు అలాగే సంకల్పకళా గ్రామంలో సహజంగా పురాతన పద్ధతిలో తయారు చేస్తున్న పప్పు ధాన్యాలను విసరడం దంచడం వంటి పనులను వారు కూడా చేసి ఆనందించారు. అనంతరం ఈ ప్రతినిధుల బృందం సహజరంగులతో టై అండ్ డై వర్క్ షాప్ లో పాల్గొని వివిధ రకాల ఆకృతల్లో దుస్తులను కట్టి రంగులు అద్దారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కోలాటం జానపద నృత్యంలో పాల్గొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిధిగా భారత నావికాదళ అడ్మిరల్ సతీమణి త్రిపాటి తూర్పు నావికాదళ ప్రధాన అధికారి సతీమణి బల్ల తదితర ఉన్నతాధికారుల సతీమణులు పాల్గొన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చిన సుమారు 60 మంది ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంకల్ప కళా గ్రామం తరపున జమీల్యా ఆకుల కార్యక్రమాలను సమన్వయపరిచారు. ఈ కార్యక్రమంలో దాట్ల వర్మ, జర్నలిస్ట్ నాయకుడు డాక్టర్ ఎంఆర్ఎన్ వర్మ గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, ప్రొఫెసర్ సుధాకర్ రెడ్డి, తులసి నేచురల్స్ అధినేత తూర్పాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి పెందుర్తి సిఐ సతీష్ బందోబస్తు ఏర్పాటు చేశారు జీవీఎంసీ జోనల్ కమిషనర్ శంకర్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించారు. సంకల్ప కళా గ్రామం వ్యవస్థాపకులు ఆకుల చలపతి రావు, పార్వతి దంపతులు, సిబ్బంది వచ్చిన వారికి సహకారం అందించారు

# రాయగడ జమ్మూ లో ఫ్రైడే-డ్రై డే కార్యక్రమం.

**గుమ్మలక్ష్మీపురం ఫిబ్రవరి 20 పెన్ పవన్.**గుమ్మలక్ష్మీపురం మండలం రేగిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల రాయగడజమ్ము గ్రామంలో శుక్రవారం నాడు వైద్య అధికారి రాజ్ మనోహర్,ఆధ్వర్యంలో ఫ్రైడే-ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది మరియు సచివాల సిబ్బంది కలిసి గ్రామాల చుట్టుప్రక్కల ఉన్న చెత్తను పోగుచేసి డంపింగ్ కు తరలించారు.ఈ మేరకు వైద్యాధికారి రాజ్ మనోహర్ మాట్లాడుతూ.ఫ్రైడే-డ్రై డే కార్యక్రమం ప్రతి శుక్రవారం పిహెచ్సి పరిధిలో ఉన్న గ్రామాలకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ గ్రామ ప్రజలతో కలిసి గ్రామమంతా శుభ్రపరిచి ముస్తాబు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## విజ్ఞాన్ దువ్వాడలో మూడు రోజుల సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్ విజయవంతం





**కూర్మన్నపాలెం:పెన్ పవర్, ఫిబ్రవరి 20 :**విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆటోనమస్, దువ్వాడలో ఫిబ్రవరి 17 నుంచి 19 తేదీ వరకు మూడు రోజుల పాటు సైబర్ సెక్యూరిటీ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిఎస్ఈ సైబర్ సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో తృతీయ సంవత్సరం బీ.టెక్ సైబర్ సెక్యూరిటీ విద్యార్థుల కోసం నిర్వహించారు. విద్యార్థులకు పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలు, ప్రాయోగిక అనుభవం కల్పించడం ఈ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించారు.

ఈ వర్క్‌షాప్‌ను సైబర్ శ్రేయ సంస్థ స్థాపకులు నిర్వహించారు. వారు విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ వివిధ విభాగాల్లో సమగ్ర ప్రాయోగిక శిక్షణ అందించారు. ఎథికల్ హ్యాకింగ్, పెనెట్రేషన్ టెస్టింగ్, డిఓఎస్/డిడిఓఎస్ దాడులు వంటి ముఖ్య అంశాలపై రియల్‌టైమ్ డెమోన్స్ట్రేషన్లు, ప్రత్యక్ష ప్రాక్టికల్ సెషన్ల ద్వారా లోతైన అవగాహన కల్పించారు.

విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సైబర్ భద్రతకు సంబంధించిన వాస్తవ ప్రపంచ సవాళ్లు, లోపాలు మరియు రక్షణ పద్ధతులపై విలువైన జ్ఞానం సంపాదించారు. ఇంటరాక్టివ్ పద్ధతిలో జరిగిన ఈ శిక్షణలో విద్యార్థులు నిపుణులతో నేరుగా సంభాషిస్తూ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ వర్క్‌షాప్ అత్యంత ప్రయోజనకరంగా, ఆచరణాత్మకంగా సాగింది.

కార్యక్రమంలో భాగంగా క్యాప్చర్ ది ఫ్లాగ్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ముగింపు కార్యక్రమంలో బహుమతులతో సత్కరించారు.

వేగంగా అభివృద్ధి చెందుతున్న సైబర్ సెక్యూరిటీ రంగంలో విద్యార్థులను భవిష్యత్ ఉద్యోగావకాశాలకు సిద్ధం చేయడంలో ఈ వర్క్‌షాప్ ముఖ్యమైన పాత్ర పోషించింది.

ఈ కార్యక్రమానికి సిఎస్ఈ సైబర్ సెక్యూరిటీ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. చి. భరత్ కుమార్ సమన్వయకర్తగా వ్యవహరించి, వర్క్‌షాప్‌ను సమర్థవంతంగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. జె. సుధాకర్, రెక్టర్ డా. వి. మధుసూదనరావు, సిఎస్ఈ సైబర్ సెక్యూరిటీ విభాగాధిపతి డా. కె. రోహిత్ కుమార్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ప్రస్తుత సాంకేతిక ప్రపంచంలో శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలతో అనుసంధానం ఎంత ముఖ్యమో వారు వివరించారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్ వృత్తి జీవితానికి ఎంతో మేలు చేస్తాయని వారు విశ్వాసం వ్యక్తం చేశారు..

## సొంత నిధులతో సచివాలయం, గ్రామాల్లో సిట్టింగ్ బల్లల ఏర్పాటు

దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 20:** గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీ సర్పంచ్ కుందేరి రామకృష్ణ తన సొంత నిధులతో పంచాయతీ సచివాలయం మరియు గ్రామాల్లో సిట్టింగ్ బల్లలను ఏర్పాటు చేయించారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికుల ప్రశంసలు అందుకుంటోంది.ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజలు ఒకచోట చేరి మాట్లాడుకునేందుకు, పరస్పర విషయాలు పంచుకునేందుకు ఈ సిట్టింగ్ బల్లలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.అలాగే పంచాయతీ సచివాలయానికి వివిధ సేవల కోసం వచ్చే ప్రజలు వేచి ఉండే సమయంలో ఇబ్బంది పడకుండా సౌకర్యంగా కూర్చునేందుకు వీలు కల్పించడమే తన ఉద్దేశమని చెప్పారు.గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఈ బల్లలు ప్రజలకు ఉపయుక్తంగా మారనున్నాయని అభిప్రాయపడ్డారు.

# 26 నుంచి జనసేన సభ్యత్వ సంబరం

- పార్టీ బలోపేతానికి 26 నుంచి జనసేన సభ్యత్వ నమోదు
- స్థానిక ఎన్నికల దిశగా జనసేన సభ్యత్వ పండుగ

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఫిబ్రవరి 20:**జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 26వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ సాయంత్రం వరకు రాష్ట్రవ్యాప్తంగా జరగనుంది. పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సత్సంకల్పంతో చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.పార్టీకి కొత్త నాయకత్వాన్ని, కొత్త బలాన్ని అందించే మహత్తర అవకాశంగా సభ్యత్వ నమోదును భావించాలని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను, వివిధ రంగాల ప్రతినిధులను కలుసుకొని పార్టీకి మరింత చేరువ చేయాలని సూచించారు.ఉద్యమి సభ్యత్వ రుసుము రూ.400గా నిర్ణయించినట్లు తెలిపారు. సభ్యత్వం చేయించుకున్న సభ్యులకు సుమారు ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని చెప్పారు. ప్రతి కార్యకర్త సమష్టిగా కృషి చేసి క్షేత్ర స్థాయి బలాన్ని చాటిచెప్పాలని, వచ్చే స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సభ్యత్వ పండుగను సన్నద్ధతగా భావించాలని కోరారు.గురువారం పిఠాపురం నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 26వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదు కార్యక్రమానికి జనసైనికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, రాష్ట్ర జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపురి గంగులయ్య సారాధ్యంలో అరకు--పాడేరు నియోజకవర్గాల్లో భారీ సంఖ్యలో సభ్యత్వ నమోదు చేపట్టాలని అన్నారు.సభ్యత్వ నమోదుతో పార్టీకి కొత్త ఉత్సాహం, శక్తి చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 20:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ సచివాలయం వద్ద ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో బిహెచ్వి రమణబాబు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ పథకాల లక్ష్యాలు, అర్హత ప్రమాణాలు, లబ్ధిదారుల ఎంపిక విధానం తదితర అంశాలను గ్రామస్తులకు వివరించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో జగదీష్, ఆర్డబ్ల్యూఎస్ జెఈ కళ్యాణ్ బాబు, ఈవోపిఆర్డి కిట్లంగి బాలకృష్ణ, పంచాయితీ కార్యదర్శి అరుణ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై పథకాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, సమర్థతకు అధికారులు కట్టుబడి ఉన్నారని ఎంపీడీవో తెలిపారు.

# తిరుపతి దేవస్థానం కల్తీ నెయ్యి విషయాన్ని ప్రజలను మభ్య పెట్టేందుకే తప్పుడు ప్రచారం

**హెరిటేజ్ పై తప్పుడు ప్రచారం తగదు రాష్ట్ర కార్యదర్శి: బొండా జగన్**

**కూర్మన్నపాలెం: పెన్ పవర్,ఫిబ్రవరి 20:**కల్తీ నెయ్యి కేసుల్లో పీకల్లోతుల్లో కూరుకుపోయిన వైసిపి హెరిటేజ్ పై ఆరోపణలు చేయడం దుర్మార్గమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం అన్నారు. ఈ సందర్భంగా తన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుమల లడ్డు తయారీలో పాలు సేకరణ లేకుండా వివిధ ద్రవాలతో కల్తీ నెయ్యి తయారీ విషయాన్ని దారి మళ్లించాలని హెరిటేజ్ పై బురద జల్లె రాజకీయం చేస్తున్నారని ప్రతిపక్ష నేతగా ఉన్నటువంటి బొత్స సత్యనారాయణ సీజ్ ప్యాకెట్ కి నెయ్యి ప్యాకెట్ కి తేడా తెలియని దుస్థితిలో ఉన్నారని ఇవన్నీ ప్రజలకు గ్రహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు విజయరామరాజు, బెల్లంకొండ రాజన్ రాజ్యం,కర్రీ కన్నారావు, పావాడ వెంకటరమణమూర్తి,జాన్ రమేష్,కళ్యాణ్ చెక్రవర్తి, సుందర్ సునిల్ తదితరులు పాల్గొన్నారు.



# భీమిలిలో నవశక్తి దేవతల ఆలయ సముదాయం పునఃప్రారంభం



**బిమిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 20 :** భీమిలి నియోజకవర్గంలోని శ్రీ శ్రీ శ్రీ నవశక్తి దేవతల ఆలయముల సముదాయం పునఃప్రా రంభ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.

4వ వార్డు కార్పొరేటర్ దవులపల్లి కొండబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎ స్ఆర్‌సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమి లి నియోజకవర్గ సమన్వయకర్త చిన్న శ్రీను కు మార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ ని ర్వాహకులు ఆమెకు పూర్ణకుంభ స్వాగతం పలి కి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చి, దేవతల ఆశీస్సులు పొందారు. ఆలయ పు నఃప్రారంభం సందర్భంగా నిర్వహించిన హోమా లు, ప్రత్యేక అర్చనలు భక్తులను ఆధ్యాత్మిక భావోద్వేగాలకు గురిచేశాయి.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ము ఖ్య నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షు డు తోట వాసు, సభ్యులు మరియు పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## తాగునీటి భద్రతపై దృష్టి పద్మనాభంలో జెడ్పీ సీఈఓ పర్యటన





**పద్మనాభం, పెన్ పవర్, ఫిబ్రవరి 20 :** పద్మనాభం మండలంలో విశాఖపట్నం జిల్లా పరిషత్ సీఈఓ పి. నారాయణమూర్తి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని శేరి ఖండం గ్రామ పంచాయతీలో తాగునీటి ట్యాం కులను పరిశీలించిన ఆయన, క్లోరినేషన్ ప్రక్రి యను స్వయంగా తనిఖీ చేసి ప్రజలకు సురక్షి తమైన తాగునీరు అందేలా కట్టుదిట్టమైన చర్య లు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి ఆదేశా లు జారీ చేశారు.

అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ పద్మనాభం ను సందర్శించిన సీఈఓ, 10వ తరగతి విద్యా ర్థులతో మమేకమై రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహిం చారు. క్రమశిక్షణ, కృషి, సమయపాలనతో ముందుకు సాగితే లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చని సూచించారు. ఇక రూ. 5 లక్షల జెడ్పీ నిధులతో మంజూరైన క్రీడా మైదాన స్థలా న్ని పరిశీలించిన ఆయన, పనులు వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసు కురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

పర్యటనలో భాగంగా సీఈఓ శ్రీ అనంత పద్మనా భ స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించు కుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కె. రూపేష్, ఏఈలు వెంకటేశ్వరరావు, హరీష్, పంచాయతీ కార్య దర్శి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ- తనిఖీ కేంద్రాన్ని పరిశీలించిన

* AMC డైరెక్టర్ బుద్ధ జ్యోతి కిరణ్



**పాడేరు, పెన్ పవర్, ఫిబ్రవరి 20:** స్థానిక వంట్లమామిడి నందు ఉన్నటువంటి పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ తనిఖీ కేంద్రాన్ని సందర్శించి చెక్ పోస్ట్ లో ఉన్నటువంటి లోటుపాటులని తెలుసుకుని మార్కెట్ కమిటీ కి మరింత ఆదాయం వచ్చేలా ప్రతీ ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించవలసిందిగా సిబ్బందికి తెలియజేయడం జరిగింది. మార్కెట్ కమిటీకి చెడ్డ పేరు తేకూడదని మార్కెట్ కమిటీ ఎటువంటి ఆరోపణలు రాకుండా ఉండాలని సిబ్బందికి తెలియజేశారు.

# వాల్తేర్ డివిజన్లో లో అధికారుల కోసం





* ఆధునిక నివాస గృహాల ప్రారంభం
* లలిత్ బోహ్రా చేతుల మీదుగా వైశాఖి రైల్వే కాలనీలో నూతన క్వార్టర్స్ ప్రారంభోత్సవం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఫిబ్రవరి 20 :** విశాఖపట్నం నగరంలోని వైశాఖి రైల్వే కాలనీలో నూతనంగా నిర్మించిన రైల్వే అధికారుల నివాస గృహాలను వాల్టేర్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డీఆర్ఎమ్ లలిత్ బోహ్రా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ఈస్ట్ కోస్ట్ రైల్వే మహి ళా సంక్షేమ సంస్థ అధ్యక్షురాలు జ్యోత్స్నా బోహ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్మించిన ఈ నివాస సముదాయంలో సెల్లార్ సౌకర్యంతో నాలుగు టైప్‌ఎ క్వార్టర్లు, ఒక టైప్‌ఎ× క్వార్టర్ ఏర్పాటు చేశారు. ఆధునిక అవసరాలను దృష్టి లో ఉంచుకుని మెరుగైన సదుపాయాలతో ఈ గృహాలను నిర్మించారు.

ఈ సందర్భంగా డీఆర్ఎమ్ మాట్లాడుతూ, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్ణీత కాలవ్యవధిలో పనులను పూర్తి చేసిన సివిల్ ఇంజినీరింగ్ బృందాన్ని అభినందించారు. అధికారులకు సౌకర్యవంతమైన, ఆధునిక నివాస వసతులు కల్పించడం ద్వారా వారి పనితీరు మెరుగుపడి, సేవల నాణ్యత పెరుగుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఇన్‌ఫ్రా ఈ. సంతారం, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఆపరేషన్స్ కె. రామా రావు, వివిధ శాఖల సీనియర్ అధికారులు, సిబ్బంది మరియు ఈస్ట్ కోస్ట్ రైల్వే మహిళా సంక్షేమ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాఫీ రైతులు తొందరపడి నష్టానికి అమ్ముకోవద్దు



**జీసీసీ మరియు మ్యాక్స్ డైరెక్టర్ అడపా విష్ణుమూర్తి**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఫిబ్రవరి 20:** కాఫీ రైతులు తొందరపడి కాఫీ గింజలను నష్టానికి అమ్ముకోవద్దని మ్యాక్స్ డైరెక్టర్ అడపా విష్ణుమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం కాఫీ ధరలు అంతర్జాతీయ మార్కెట్లో తగ్గటం సహజమే అని, ధరలు పెరుగుదల తరుగుదల సహజమే కనుక రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మన గిరిజన ప్రాంతంలో పండించే కాఫీ అంత సేంద్రియ పద్ధతిలో పండిస్తున్నాము కాబట్టి మార్కెట్లో మన కాఫీ కి డిమాండ్ ఉంటుందని ఆయన అన్నారు. గిరిజన సహకార సంస్థ ద్వారా కిలో 270 రూపాయలు చొప్పున కొనుగోలు చేసే ప్రక్రియ త్వరలో జరుగుతుందని, ఉన్నత అధికారులతో మాట్లాడటం జరిగిందని అన్నారు. ప్రస్తుతం కాఫీ ఏ ఏరియాలో ఎంత నిలువ ఉందో సర్వే చేయడం జరుగుతుందని త్వరలోనే కొనుగోలు చేయడం జరుగుతుందని విష్ణుమూర్తి తెలిపారు.

# ఆధ్యాత్మికలో మరో ముందడుగు..!

**ఉక్కుర్బ భీమలింగేశ్వర స్వామి క్షేత్రానికి రాజాం గురువు రాక**



**హుకుంపేట, పెన్ పవర్ ఫిబ్రవరి 20:** హుకుంపేట మండలం తడిగిరి పంచాయతీ ఉక్కుర్బ గ్రామంలో పూర్వం స్వయంభువుగా వెలసిన శ్రీశ్రీశ్రీ భీమలింగేశ్వర స్వామివారి దేవాలయాన్ని ఈ నెల 27వ తేదీ శుక్రవారం ప్రముఖ ఉపాశకులు శ్రీ వి పి ఎస్ ఆర్ మూర్తి రాజాం గురువు , శ్రీ పైడిదుర్గ పీఠం సందర్శించనున్నారు. ఆలయ కమిటీ సభ్యుల ప్రత్యేక అభ్యర్థన మేరకు శుక్రవారం ఉదయం 9 గంటలకు ఆయన ఈ క్షేత్రానికి చేరుకుంటారు. ఆయన తొలిసారిగా ఈ ఆలయాన్ని సందర్శిస్తున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు తడిగిరి పంచాయతీ పరిసర గ్రామాల్లోని భక్తులు, శ్రేయోభిలాషులు మరియు ఈ ప్రాంత ఉద్యోగులు ఆ రోజు మధ్యాహ్నం వరకు తమ పనులను వాయిదా వేసుకుని లేదా సెలవు తీసుకుని తరలిరావాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది. స్వామివారి కృపతో పాటు గురువు ఆశీస్సులు పొందేందుకు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# 22న బరడలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




* అంగవైకల్య నిర్ధారణ శిబిరం.
* సెయింట్ ఆన్స్ హెల్త్ సెంటర్ పాడేరు వారి ఆధ్వర్యంలో నిర్వహణ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఫిబ్రవరి 20.** మండలంలో గల బరడ పంచాయతీ కేంద్రంలో సెయింట్ ఆన్స్ హెల్త్ సెంటర్ పాడేరు వారి ఆధ్వర్యంలో 22 తారీకు ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం, అంగవైకల్య నిర్ధారణ శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. బరడ ఎంపీపీ పాఠశాల ప్రాంగణంలో జరిగే ఉచిత వైద్య శిబిరంలో మొత్తం ఐదుగురు వైద్యులు పాల్గొంటున్నారని, వైద్య శిబిరంలో అంగవైకల్యానికి సంబంధించి భువనేశ్వర్ నుంచి స్పెషలిస్ట్ వైద్యుడు వస్తున్నట్లు సెంటెన్స్ హెల్త్ సెంటర్ సిబ్బంది తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షించి ఉచితంగానే కళ్లద్దాలు పంపిణీ చేస్తారని, అవసరమైన వారికి శస్త్ర చికిత్స చేయుటకు తరలిస్తారన్నారు. మూగ, చెవిటి, కాలు చేతులు అంగవైకల్యం గలవారికి కావలసిన పరికరాలను ఉచితంగానే పంపిణీ చేస్తారని తెలిపారు. మంద దృష్టి గల పిల్లలకు సైతం పరీక్షించి వైద్యం అందిస్తారన్నారు. ఆదివారం జరిగే వైద్య శిబిరంలో అంగవైకల్యా పరికరాలు అవసరమున్న వారికి మార్చి 15వ తారీఖున ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు. వైద్య శిబిరంలో అంగవైకల్యానికి సంబంధించి వీల్ చైర్లు, కృత్రిమ కాళ్లు, చేతులు, నడక కర్రలు, వాకర్లు, ట్రై సైకిళ్లు వంటి అంగవైకల్య పరికరాలను ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ పవిత్ర కుమార్ సుబుది, డాక్టర్.సిస్టర్ సుకన్య, డాక్టర్ అమూల్య, డాక్టర్ నిస్సి పాల్గొంటున్నట్లు తెలిపారు. నేత్ర వైద్యం, అంగవైకల్య నిర్ధారణ వైద్య శిబిరానీ సద్వినియోగం చేసుకోవాలని సెంటెన్స్ వైద్య సిబ్బంది కోరారు.

## జి మాడుగుల సిపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగస్తుల మండల కమిటీ ఏకగ్రీవంగాఎన్నిక

* నూతన మండల అధ్యక్షునిగా పెండెలీ.రామకృష్ణ.



**పాడేరు, పెన్ పవర్ ఫిబ్రవరి 20:** జి మాడుగుల సీపీ ఎస్ ఉపాధ్యాయ , ఉద్యోగస్తుల మండల కమిటీ ఎన్నికలు , జిల్లా అధ్యక్షులు మోరీ.మోహన్ బాబు, ఉపాధ్యక్షులు సాగిన.వెంకటరమణ, . అసోసియేట్ ప్రెసిడెంట్ పెండెలి .రాంబాబు, బూడిదే. భాస్కరరావు, పి.చిన సింహాచలం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగింది.నూతన మండల అధ్యక్షులుగా పెండెలి.రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా సారె.సత్యనారాయణ, మిగతా సభ్యులుగా భానుమూర్తి, బాబూరావు శంకరరావు, చిరంజీవి, కోటేశ్వరరావు,వసంతరాణి,రామచందరావు, జయకృష్ణ, ఎన్నికై ఉన్నారు.

పాత పెన్షన్ సాధించే వరకు ఉద్యమిస్తామనిఅలాగే మార్చి 1 తేదీన జరిగే సాగర గోసే కార్యక్రమానికి అందరు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎస్ జిల్లా అధ్యక్షులు మోరి మోహన్ బాబు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర సేవలు ప్రారంభం



**నర్సీపట్నం, పెన్ పవర్ (ఫిబ్రవరి 20) :** నర్సీపట్నంలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర సేవలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో 52వ శాఖను నర్సీపట్నంలో ఆర్డిఓ వి.వి. రమణ చేతుల మీదుగా ప్రారంభించారు. శుక్రవారం ఉదయం అట్టహాసంగా జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు విద్యుత్ శాఖ ఇఇ ఎస్. రామకృష్ణ, తహశీల్దార్ ఎల్. రామారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర జోనల్ మేనేజర్ ఎ. వైద్యనాథ్, నర్సీపట్నం బ్రాంచ్ మేనేజర్ సింహాద్రి నాగలక్ష్మి పుష్పగుచ్చాలు అందజేసి సాదరంగా ఆహ్వానం పలికారు. నర్సీపట్నం శాఖను ఆర్డీవో వి.వి. రమణ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించగా, ఏటీఎం కౌంటర్ ను ఎస్. రామకృష్ణ ప్రారంభించారు. స్ట్రాంగ్ రూం ను తహశీల్దార్ రామారావు ప్రారంభించారు. బ్రాంచ్ మేనేజర్ ఛాంబర్ ను జోనల్ మేనేజర్ వైద్యనాథ్ ప్రారంభించారు. ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన జరిగిన అనంతరం జోనల్ మేనేజర్ వైద్యనాథ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో 52వ శాఖను నర్సీపట్నంలో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర అత్యుత్తమ సేవలలో అగ్రగామిగా ఉందన్నారు. సామాన్యులకు తక్కువ వడ్డీరేట్లకు రుణాలు అందజేస్తున్నామని అన్నారు. వ్యాపారస్తులకు వారి అంచనాలకు తగ్గట్లుగా రుణాలను అందిస్తున్నామని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర సేవలు వినియోగించుకుని వారు అభివృద్ధి చెందడమే కాకుండా బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను సాలువాతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

